



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 221 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం శనివారం 20 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 221 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM SAT 20 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur




## గుడివాడ అమర్‌నాథ్‌కు మహిళా కమిషన్ నోటీసులు

- హోంమంత్రి అనితపై వ్యాఖ్యల నేపథ్యంలో అమర్‌నాథ్‌పై మహిళా కమిషన్ సీరియస్
- ఈ నెల 24న విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశం
- సుమోటోగా కేసు నమోదు చేసినట్లు తెలిపిన కమిషన్
- తన వ్యాఖ్యలను టీడీపీ వక్రీకరించిందన్న గుడివాడ అమర్‌నాథ్
- మహిళల గౌరవానికి భంగం కలిగించేలా వ్యాఖ్యలు ఉన్నాయని కమిషన్ భావన

- మిగతా 2లో

## సాయికృష్ణ, క్రాంతికుమార్ మరణాలపై సీబీఐ విచారణ జరపాలి

- సాయికృష్ణ ఇంటికి జగన్ వెళ్లేంత వరకు ప్రభుత్వం ఎందుకు స్పందించలేదన్న అంబటి
- జగన్ వెళితే తప్ప సీఐ మీద కేసు నమోదు చేయరా అని ప్రశ్న
- మరణాల వెనుక సీఐతో పాటు ఉన్నతాధికారుల హస్తం ఉందని ఆరోపణ



- మిగతా 2లో

## కోల్‌కతాలో పారిశ్రామిక దిగ్గజాలతో నారా లోకేశ్ వరుస భేటీలు

- ఏపీకి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా మంత్రి లోకేష్ కోల్‌కతా పర్యటన
- ఈవీ, సోలార్, స్టీల్, ఆగ్రో రంగాల దిగ్గజాలతో వరుస భేటీలు
- రాయలసీమలో సోలార్ హబ్, నెల్లూరులో ఈవీ యానోడ్ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు
- అమరావతి, పారిశ్రామిక కారిడార్లను చూపుతూ పరిశ్రమల స్థాపనకు ఆహ్వానం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని కంపెనీల ప్రతినిధుల హామీ



- మిగతా 2లో



## కొడాలి నానిపై విచారణకు ఏపీ ప్రభుత్వం అనుమతి

- 2021 ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో నాని అనుచిత వ్యాఖ్యలు
- అప్పట్లో నానిపై విచారణకు అనుమతిని ఇవ్వని వైసీపీ ప్రభుత్వం
- కృష్ణా జిల్లా కలెక్టర్ ప్రతిపాదన మేరకు విచారణకు అనుమతించిన ప్రభుత్వం

పెన్ పవర్ డెస్క్: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తన ఘాటు వ్యాఖ్యలతో, బూతు పురాణాలతో నిత్యం వార్తల్లో నిలిచిన మాజీ మంత్రి కొడాలి నానికి కూటమి ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. నాటి పంచాయతీ

- మిగతా 2లో



## ఫుట్‌పాత్‌పై నడక ప్రాథమిక హక్కు: సుప్రీంకోర్టు కీలక తీర్పు

- ఫుట్‌పాత్‌పై నడవడం ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు ప్రకటన
- మోటారు వాహనాల కన్నా పాదచారులకే అధిక ప్రాధాన్యం
- ఫుట్‌పాత్‌ల నిర్మాణం, నిర్వహణ స్థానిక సంస్థల బాధ్యత అని స్పష్టీకరణ
- కర్ణాటకలో బాలుడి మృతి ఘటనపై విచారణ సందర్భంగా కీలక తీర్పు

పెన్ పవర్ డెస్క్:దేశంలో పాదచారుల భద్రతకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం ఒక కీలక తీర్పును వెలువరించింది. సక్రమంగా నిర్మించి, నిర్వహించే ఫుట్‌పాత్‌లపై నడవడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మోటారు వాహనాల రాకపోకల కంటే పాదచారుల హక్కులకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ధర్మాసనం తేల్చి చెప్పింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఎ.ఎస్. చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(డి)

- మిగతా 2లో

## మోదీ 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారు



- సంగారెడ్డిలో రాహుల్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించిన జగ్గారెడ్డి దంపతులు
- రాహుల్ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేశారన్న జగ్గారెడ్డి
- దేశం కోసం మోదీ ఏం చేశారో బీజేపీ నేతలు చెప్పగలరా అని ప్రశ్న

- మిగతా 2లో



## తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళన... జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే

- తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సన్నాహాలు
- జూన్ 25 నుంచి ఇంటింటికి వచ్చి వివరాల సేకరణ
- సుమారు 25 ఏళ్ల తర్వాత జరుగుతున్న అతిపెద్ద కసరత్తు
- సన్నద్ధతపై అధికారులతో సీఈఓ సుదర్శన్ రెడ్డి సమీక్ష

పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళనకు ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. సుమారు 25 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) – 2026' కార్యక్రమాన్ని జూన్ 25 నుంచి చేపట్టనున్నారు. ఈ కార్యక్రమ సన్నద్ధతపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి

- మిగతా 2లో

## సీఎం చంద్రబాబును కలిసిన సాయికృష్ణ తల్లి, కుటుంబ సభ్యులు



- విజయవాడ యువకుడు సాయి కృష్ణ అదృశ్యంపై సీఎం చంద్రబాబు స్పందన
- బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వ అండ ఉంటుందని హామీ
- కేసుపై ఇప్పటికే ఉన్నతస్థాయి దర్యాప్తు జరుగుతోందని వెల్లడి
- దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- మే 9 నుంచి కనిపించకుండా పోయిన సాయి కృష్ణ

- మిగతా 2లో

## అమెరికా-ఇరాన్ చర్చలు వాయిదా..



- ఇటీవల అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రక ఒప్పందం
- కొనసాగింపుగా స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన అమెరికా-ఇరాన్ చర్చలు
- ఒప్పందం అమలు, పర్యవేక్షణపై ఈ చర్చలు
- అమెరికా ఉపాధ్యక్షుడి పర్యటన వాయిదా పడినట్టు వైట్‌హౌస్ ప్రకటన
- సాంకేతిక, లాజిస్టిక్ కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడి
- దాంతో చర్చలు కూడా వాయిదా

- మిగతా 2లో

## ఫొటో కోసం ప్రాధేయపడాల్సిన అవసరం లేదు.. ట్రంప్‌నకు మెలోని కౌంటర్

పెన్ పవర్ డెస్క్:ఫ్రాన్స్ వేదికగా జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సులో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని తనతో ఫొటో దిగడానికి ఉబలాట పడ్డారంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



- మిగతా 2లో




# కాపుల ఓట్ల కోసం వైసీపీ ప్రత్యేక వ్యూహం రెడీ చేసిందా?

వైసీపీ కాపు సామాజికవర్గం ఓట్లపై కన్నేసింది. వచ్చే ఎన్నికల్లో కాపు సామాజికవర్గాన్ని తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నం ప్రారంభించింది. కూటమిలో ఉన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై కాపు సామాజికవర్గం లో నెలకొన్న అసంతృప్తిని క్యాష్ చేసుకునేందుకు వడి వడిగా చర్యలను ప్రారంభించింది. ప్రధానంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను గెలుచుకునేందుకు పావులు కదుపుతోంది. గత రెండేళ్ల కాలంలో కాపు సామాజికవర్గానికి కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందని కాపులు బలంగా నమ్ముతున్న సమయంలో వారికి తాము అండగా ఉన్నామంటూ వైసీపీ ముందుకు వస్తుంది.

కోనసీమ జిల్లాలో...

అందులో భాగంగానే కాపు నేతల సమావేశం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరగనుంది. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఈ ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కోనసీమ జిల్లాలోలని వెంకటాయ పాలెంలో ఈ నెల 21వ తేదీన ఈ సమావేశం జరగనుంది. లంచ్ మీటింగ్ కు వైసీపీలో ఉన్న కీలక కాపునేతలకు ఆహ్వానం పలికారు. మరో రెండు విడతలుగా కాపు నేతల ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, కాపు సామాజికవర్గానికి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరగనుంది. భవిష్యత్ కార్యాచరణను చర్చించనున్నారు. వరస మీటింగ్ లు జరుపుతూ కాపు సామాజికవర్గం ఓట్లను ఆకట్టుకునేందుకు ఈ సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది.

కాపు కార్పొరేషన్ ఉద్యోగాలకు...

కాపులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేయకపోవడం, కాపు కార్పొరేషన్ కు నిధులను కేటాయించకపోవడం వంటి అంశాలతో ప్రధానంగా ఆ సామాజికవర్గంలో అసంతృప్తి నెలకొంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో కాపు కార్పొరేషన్ కు నివధులు కేటాయించే విషయాన్ని ఊరు వాడా తిరిగి ప్రత్యేకంగా సమావేశాలు పెట్టి చెప్పనున్నారు. అలాగే కాపు సామాజికవర్గం నుంచి కేవలం ఉప ముఖ్యమంత్రి పదవికే పవన్ కల్యాణ్ డిసైడ్ అయ్యారని, మరో పదిహేనేళ్ల పాటు చంద్రబాబు ముఖ్యమంత్రి గా ఉంటారన్న పవన్ వ్యాఖ్యలను కూడా పదే పదే ప్రచారం చేస్తూ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న కాపు సామాజికవర్గాన్ని తమ వైపునకు తిప్పుకునేందుకే వైసీపీ తొలి ప్రయత్నం మొదలు పెట్టిందనే చెప్పాలి.

## మోదీ 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారు

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తన మార్క్ పొలిటికల్ కామెంట్స్‌తో మరోసారి వార్తల్లో నిలిచారు. సంగారెడ్డి వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జగ్గారెడ్డి, ఆయన భార్య ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు. సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ లాంటి జాతీయ స్థాయి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నాడు కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చినవేనని జగ్గారెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్ కష్టపడి నిర్మించిన ఇలాంటి ప్రభుత్వ ఆస్తులను... నేటి బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రైవేటీకరణ చేస్తూ లూటీ చేస్తోందని మండిపడ్డారు. "నెహ్రూ పాలనను బ్రేక్ చేశామని బీజేపీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు. రాహుల్ గాంధీ ముత్తాత (నెహ్రూ), నానమ్మ (ఇందిరా గాంధీ), తండ్రి (రాజీవ్ గాంధీ), తల్లి (సోనియా గాంధీ) ఈ దేశం కోసం ఏం త్యాగాలు చేశారో, ఎలాంటి సంస్థలు నిర్మించారో నేను ఆధారాలతో సహా వివరిస్తా. మరి గత 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న ప్రధాని మోదీ దేశానికి ఏం చేశారో బీజేపీ నేతలు సమాధానం చెబుతారా?" అని సూటిగా ప్రశ్నించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని... ఈ లెక్కన దేశ యువతకు ఇప్పటివరకు ఏకంగా 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారంటూ జగ్గారెడ్డి మండిపడ్డారు. దేశం బాగుపడాలన్నా, నిరుద్యోగం అంతమవ్వాలన్నా రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవలం ప్రెస్‌మీట్‌లకే పరిమితం కాకుండా.. రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకల జ్ఞాపకార్థం జగ్గారెడ్డి దంపతులు దాదాపు 350 మంది పాఠశాల చిన్నారులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు.

## ఫుట్‌పాత్‌పై నడక ప్రాథమిక హక్కు: సుప్రీంకోర్టు కీలక తీర్పు

- మొదటి పేజి తరువాయి

(దేశవ్యాప్తంగా స్వేచ్ఛగా సంచరించే హక్కు), ఆర్టికల్ 21 (జీవించే హక్కు)లలో భాగంగానే ఫుట్‌పాత్‌పై నడిచే హక్కు కూడా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. గౌరవప్రదమైన జీవనానికి సురక్షితమైన ఫుట్‌పాత్‌లు అత్యవసరమని, వాటిని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జస్టిస్ నరసింహ తన తీర్పులో వివరించారు.

కర్ణాటకలో చోటుచేసుకున్న ఒక విషాద ఘటన ఈ తీర్పునకు నేపథ్యంగా నిలిచింది. పాఠశాలకు వెళుతున్న ఒక బాలుడిని లారీ ఢీకొట్టడంతో అతడు మరణించాడు. ఆ ప్రాంతంలో సరైన ఫుట్‌పాత్ లేకపోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తేలింది. ఈ కేసులో బాధితుడి కుటుంబానికి చెల్లించాల్సిన పరిహారాన్ని సుప్రీంకోర్టు రూ.11.44 లక్షలకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. దేశంలోని నగరాల్లో ఫుట్‌పాత్‌లు సక్రమంగా లేకపోవడం, ఆక్రమణలకు గురికావడం లేదా పూర్తిగా అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను కోర్టు ప్రస్తావించింది. దీనిని ఒక నాగరికతా సమస్యగా న్యాయస్థానం అభివర్ణించింది. రహదారులు ఉన్న ప్రతిచోటా ఫుట్‌పాత్‌లను నిర్మించి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, పంచాయతీలదేనని గుర్తు చేసింది. పాదచారుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని సూచించింది. ఈ చారిత్రాత్మక తీర్పు భవిష్యత్తులో పట్టణ ప్రణాళిక విధానాలపై గణనీయమైన ప్రభావం చూపుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# అప్పట్లో తాడేపల్లిగూడెంలో సీఐ నాగరాజుపై తీవ్ర ఆరోపణలు..

# స్టేషన్‌లోనే సెటిల్‌మెంట్ల రాజకీయం?

- పాత్రికేయులకు అడ్డుకట్ట, ఫిర్యాదుదారులకు ఇబ్బందులు..
- నాగరాజు వ్యవహారశైలిపై మళ్లీ తాడేపల్లిగూడెంలో చర్చ
- స్టేషన్ గేట్లు మూసి సెటిల్‌మెంట్లు జరిగేవా? ఫిర్యాదుదారుల పట్ల దురుసు వ్యవహారం?
- మొన్నటి ఘటన తో నాగరాజు ప్రవర్తన ఇప్పటికీ తాడేపల్లి గూడెంలో చర్చే
- గెస్ట్ హౌస్‌లలో బేరసారాల ప్రచారం... ఆస్తులు, ప్రభావంపై స్థానిక వర్గాల్లో చర్చ

**తాడేపల్లిగూడెం పట్టణంలో సీఐగా పనిచేసిన నాగరాజు వ్యవహారశైలిపై అప్పట్లో వినిపించిన ఆరోపణలు మరోసారి చర్చనీయాంశమవుతున్నాయి. స్టేషన్‌లో సెటిల్‌మెంట్లు, పాత్రికేయుల ప్రవేశంపై ఆంక్షలు, ఫిర్యాదుదారుల పట్ల దురుసు ప్రవర్తన వంటి అంశాలపై పలువురు అప్పట్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు స్థానిక వర్గాలు గుర్తు చేస్తున్నాయి.**

**ఎడిటర్, పెన్ పవర్ భీమవరం జూన్ 19:**

తాడేపల్లిగూడెం పట్టణంలో సీఐగా పనిచేసిన కాలంలో నాగరాజు వ్యవహారశైలిపై అప్పట్లో వినిపించిన వివిధ ఆరోపణలు ప్రస్తుతం మరోసారి చర్చకు వస్తున్నాయి. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, ప్రజలకు అందుబాటులో ఉండే విధానం, మీడియాతో సంబంధాల విషయంలో ఆయన తీరు వివాదాస్పదంగా మారిందని పలువురు అప్పట్లో ఆరోపించినట్లు స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి.

పట్టణంలోని కొంతమంది పాత్రికేయులను పోలీస్ స్టేషన్‌కు రానివ్వకుండా అడ్డుకునేవారని, ఎవరైనా సమాచారం కోసం స్టేషన్‌కు వస్తే "మీకు ఇక్కడ ఏమి పని?" అంటూ ప్రశ్నించేవారని ఆరోపణలు వినిపించాయి. అయితే ఒక టీవీ ఛానల్ ప్రతినిధితో మాత్రం సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ సమాచారం పంచుకునేవారని అప్పట్లో చర్చ సాగింది. ఫిర్యాదులతో స్టేషన్‌కు వచ్చిన సాధారణ ప్రజల పట్ల కూడా దురుసుగా వ్యవహరించేవారనే విమర్శలు వ్యక్తమయ్యాయి. కొందరు బాధితులు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన సందర్భాల్లో సరైన స్పందన లభించలేదని, పోలీస్ స్టేషన్‌లో భయాందోళనల వాతావరణం నెలకొనేదని స్థానికులు గుర్తు చేస్తున్నారు. కొన్ని ఘటనల్లో వ్యక్తులపై తీవ్రంగా దాడులు జరిగాయని, ఆ ఘటనల వల్ల బాధితులు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నారనే ఆరోపణలు కూడా అప్పట్లో వినిపించాయి. అనంతరం విషయం బయటకు రాకుండా రహస్యంగా వైద్యసేవలు అందించినట్లు ప్రచారం జరిగినా, అధికారికంగా అలాంటి అంశాలు ఎప్పుడూ ధృవీకరించబడలేదు. ఇక సెటిల్‌మెంట్ల వ్యవహారంలో నాగరాజు పేరు తరచూ వినిపించేదని స్థానిక రాజకీయ, వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. పోలీస్ స్టేషన్ గేట్లు మూసివేసి మరీ లోపల రాజీ చర్చలు నిర్వహించేవారని, కొన్ని వ్యవహారాల్లో లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు అప్పట్లో సంచలనం సృష్టించాయి. ఒక సెటిల్‌మెంట్ వ్యవహారంలో రూ.50 లక్షల వరకు వసూలు చేశారనే ప్రచారం కూడా సాగింది.

సాయంత్రం సమయాల్లో భీమవరం రూరల్ సర్కిల్ పరిధిలోని ఒక మాజీ ఎమ్మెల్యేకు సంబంధించిన చేపల చెరువుల వద్ద ఉన్న గెస్ట్ హౌస్‌లు, తాడేపల్లిగూడెం రూరల్ ప్రాంతంలోని తోటల వద్ద బేరసారాలు జరిగేవన్న ఆరోపణలు వినిపించాయి. ఆర్థిక లావాదేవీలు అధికారిక వ్యవస్థకు దూరంగా సాగేవన్న చర్చ కూడా అప్పట్లో స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది.

నాగరాజు పోలీస్ శాఖలోని ఒక ఉన్నతాధికారి బంధువు కావడంతో తన ప్రభావాన్ని ఉపయోగించుకునేవారని, తాను నిజాయితీపరుడిననే ప్రచారాన్ని కింది సిబ్బంది ద్వారా నిర్వహించేవారనే విమర్శలు కూడా వ్యక్తమయ్యాయి. మరోవైపు భారీ ఆస్తులు, విస్తారమైన భూములు, విలాసవంతమైన జీవనశైలి గురించి స్థానిక వర్గాల్లో తరచూ చర్చ నడిచేదని సమాచారం. మొత్తానికి ప్రజలను రక్షించాల్సిన రక్షకులే ... ప్రజలను పీక్కుతినే బక్షకులుగా మారితే .. సామాన్య ప్రజలు న్యాయం కోసం ఇంకెక్కడికి వెళ్లాలి... ?

## అమెరికా-ఇరాన్ చర్చలు వాయిదా..

అమెరికా, ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన కీలక చర్చలు వాయిదా పడ్డాయి. ఈ చర్చల్లో ఖతార్, పాకిస్థాన్ కూడా పాల్గొనాల్సి ఉంది. ఈ విషయాన్ని స్విట్జర్లాండ్ విదేశాంగ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. చర్చల నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నామని, దానికి సంబంధించిన సన్నాహక పనులు కొనసాగుతున్నాయని తెలిపింది. ప్రస్తుతానికి దీనిపై మరింత సమాచారం ఇవ్వలేమని పేర్కొంది. మరోవైపు, ఇరాన్‌తో సాంకేతిక చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేపట్టాల్సిన పర్యటన వాయిదా పడినట్టు వైట్‌హౌస్ వెల్లడించింది. అయితే, చర్చల కోసం సన్నాహాలు కొనసాగుతున్నాయని, ఇటీవల కుదిరిన అవగాహన ఒప్పందం అమలు లక్ష్యంగా తదుపరి దశ చర్చలు ప్రారంభించడంపై ఇరుపక్షాలు దృష్టి సారించాయని తెలిపింది. "లాజిస్టిక్స్ పరమైన అంశాలు ఎప్పుడూ సులభంగా ఉండవు" అని వైట్‌హౌస్ ప్రతినిధి పేర్కొన్నారు. అంతకుముందు, వైట్‌హౌస్‌లో మాట్లాడిన వాన్స్.. ఈ వారాంతంలోనే చర్చలు ప్రారంభం కావచ్చని అంచనా వేశారు. అయితే, ఇరాన్ నుంచి ప్రతినిధులు బయటకు రావడం అంత సులభం కాదని, సమన్వయం సవాలుగా మారిందని ఆయన అంగీకరించారు. అమెరికా బృందానికి తానే నాయకత్వం వహించనున్నట్టు స్పష్టం

చేశారు. ఇప్పటికే కుదిరిన రాజకీయ ఒప్పందాన్ని ఆచరణలో పెట్టడం, దాని అమలు, పర్యవేక్షణ, నిబంధనలపై స్పష్టత కోసం ఈ చర్చలు జరగాల్సి ఉంది. "మేము మాటలను నమ్మం. చేతలను, ప్రవర్తనను మాత్రమే విశ్వసిస్తాం" అని వాన్స్ పేర్కొంటూ, చర్చల్లో అమెరికా వైఖరి ఎలా ఉండబోతోందో స్పష్టం చేశారు. ప్రస్తుతానికి కొత్త షెడ్యూల్‌ను ప్రకటించనప్పటికీ, వీలైనంత త్వరగా చర్చలు ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.

## సాయికృష్ణ, క్రాంతికుమార్ మరణాలపై సీబీఐ విచారణ జరపాలి

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన విజయవాడ సాయికృష్ణ మిస్సింగ్ వ్యవహారం, అలాగే క్రాంతికుమార్ అనుమానాస్పద మృతి కేసులపై సీబీఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో సాగుతున్న పోలీసుల దుర్మార్గాలపై తమ పోరాటం ఆగే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సాయికృష్ణ ఇంటికి వైసీపీ అధినేత జగన్ వెళ్లి పరామర్శించే వరకు ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆయన నిలదీశారు. "గత నెల 28వ తేదీనే అడ్వకేట్ కనకదుర్గ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. అయినా సరే బాధ్యులైన పోలీసులపై ఎందుకు కేసు నమోదు చేయలేదు? జగన్ ఆ కుటుంబానికి అండగా నిలబడేందుకు వెళ్తే తప్ప సీఐ మీద కేసు నమోదు చేయరా? అంటే రాష్ట్రంలో లాకప్ డెత్ జరిగిందని ప్రభుత్వం పరోక్షంగా అంగీకరించినట్లే కదా" అని ప్రశ్నించారు.

సాయికృష్ణ పిన్ని కనకదుర్గ హైకోర్టులో పిల్ దాఖలు చేసిన తర్వాతే అసలు కథ ప్రారంభమైందని, కేవలం సీఐ నాగరాజును సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని మండిపడ్డారు. పేరిపోగు క్రాంతికుమార్ కూడా సదరు సీఐ పెట్టిన థర్డ్ డిగ్రీ టార్చర్ భరించలేకే ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ రెండు మరణాల వెనుక సీఐతో పాటు ఇంకా చాలా మంది ఉన్నతాధికారుల హస్తం ఉందని, వారందరినీ ఈ కేసులో నిందితులుగా చేర్చాలని డిమాండ్ చేశారు.

సాయికృష్ణ మృతదేహానికి సంబంధించిన ఫొటోలు, కాళ్లపై ఉన్న గాయాల దృశ్యాలు ఫేక్ అంటూ జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేస్తున్న ప్రచారాన్ని అంబటి రాంబాబు తీవ్రంగా తప్పుపట్టారు. "అవి ఫేక్ ఫొటోలు అయితే సాయికృష్ణను బతికుండగా చూపించండి. ఒకవేళ నేను చూపించిన ఆధారాలు తప్పు అయితే నాపై లీగల్‌గా కేసు పెట్టుకోండి. చనిపోయిన సాయికృష్ణ కుటుంబం తాము జనసేన పార్టీ వారమని స్వయంగా చెబుతున్నా.. కూటమి నాయకులు ఆ ఇంటికెళ్లి పరామర్శించకపోగా, కేసును రాజీ చేయాలని చూడటం సిగ్గుచేటు. కనీసం ఆ తల్లి అడుగుతున్న సాయికృష్ణ అస్థికలను కూడా ఇవ్వకుండా మాయం చేశారు. జనసేన నాయకులుగా ఉండి సొంత క్యాడర్‌కు న్యాయం చేయలేనప్పుడు ఏం ప్రయోజనం?" అంటూ దుయ్యబట్టారు.

విపక్షంగా బాధితులకు న్యాయం చేయాలని తాము చూస్తుంటే కూటమి ప్రభుత్వం తమపై బురద జల్లడం దుర్మార్గమన్నారు. సాయికృష్ణ కేసులో తెరవెనుక ఉన్న పాత్రధారులంతా బయటకు రావాలని, అలాగే దళిత యువకుడు క్రాంతికుమార్ కుటుంబానికి కూడా ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార బలంతో సాయికృష్ణ కుటుంబాన్ని మాయ చేసి ఉండొచ్చు కానీ... నిర్వీర్యమైన పోలీస్ వ్యవస్థ పనితీరుపై, ప్రభుత్వ అరాచక పోకడలపై వైసీపీ చట్టపరమైన, రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తుందని అంబటి రాంబాబు హెచ్చరించారు.

## తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళన... జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే

- మొదటి పేజి తరువాయి

గురువారం అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారులు (డీఈఓలు), ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓలు), అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డితో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), ఏజెంట్లతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ప్రక్రియలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి, వాటిని ధృవీకరిస్తారు. నకిలీ, మరణించిన మరియు చిరునామా మారిన ఓటర్లను జాబితా నుంచి తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 35,000 మందికి పైగా బీఎల్ఓలు, దాదాపు 26,000 మంది బూత్ లెవల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించనున్నారు.

2026 అక్టోబర్ 1వ తేదీని అర్హత తేదీగా ప్రామాణికంగా తీసుకుని తుది ఓటరు జాబితాను ప్రచురిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 3.39 కోట్ల మంది ఓటర్ల వివరాలను ఈ సర్వేలో సమగ్రంగా పరిశీలించనున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఓటు వివరాలను సరిచూసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## గుడివాడ అమర్‌నాథ్‌కు మహిళా కమిషన్ నోటీసులు

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల విషయంలో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసినట్లు కమిషన్ స్పష్టం చేసింది.

వివరణ ఇచ్చేందుకు జూన్ 24వ తేదీ ఉదయం 11 గంటలకు కమిషన్ ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని అమర్‌నాథ్‌ను నోటీసులో ఆదేశించారు. తన వ్యాఖ్యలకు సంబంధించి తగిన ఆధారాలతో సహా వివరణ ఇవ్వాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా స్పందించని పక్షంలో, అందుబాటులో ఉన్న ఫిర్యాదులు, వీడియో క్లిప్‌లు, ఇతర ఆధారాల బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని కమిషన్ హెచ్చరించింది.

ఇటీవల మంత్రి అనితను ఉద్దేశిస్తూ అమర్‌నాథ్ పరుష వ్యాఖ్యలు చేశారు. ఆమెను "మేకప్ మినిస్టర్" అని, ఆమె మేకప్‌తో గోడలకు పుట్టీ పెట్టుకోవచ్చని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. అయితే, తన వ్యాఖ్యలపై అమర్‌నాథ్ తర్వాత స్పందించారు. టీడీపీ తన మాటలను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తోందని ఆరోపించారు. తాను మహిళలను గానీ, ఏ వర్గాన్ని గానీ కించపరచలేదని, ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలకు మాత్రమే బదులిచ్చానని తెలిపారు. తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని, భవిష్యత్తులో అనిత తీరు మారకపోతే ఇలాగే స్పందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలను మహిళల గౌరవానికి భంగం కలిగించేవిగా పరిగణిస్తూ మహిళా కమిషన్ ఈ చర్యలు చేపట్టింది.

## సీఎం చంద్రబాబును కలిసిన సాయికృష్ణ తల్లి, కుటుంబ సభ్యులు

విజయవాడలో సంచలనం సృష్టించిన యువకుడు గాదె సాయికృష్ణ అదృశ్యం కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. సాయికృష్ణ కుటుంబాన్ని శుక్రవారం ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కేసుపై ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణ జరుగుతోందని, దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులు ఇవాళ స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో కలిసి సీఎం చంద్రబాబు వద్దకు వెళ్లారు. ఆయనను కలిసి తమ ఆవేదనను విన్నవించుకున్నారు. వారి గోడును ఓపికగా విన్న ముఖ్యమంత్రి, బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మే 9న ఒక కేసు విచారణ నిమిత్తం కృష్ణలంక పోలీసులు సాయికృష్ణను తీసుకెళ్లారని, అప్పటి నుంచి అతని ఆచూకీ లభించలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇది కస్టోడియల్ డెత్ అయి ఉండవచ్చని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే, సాయికృష్ణ అదృశ్యమయ్యాడని, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనపై ఇప్పటికే స్పందించిన ప్రభుత్వం, కృష్ణలంక సీఐ నాగార్జును సస్పెండ్ చేసింది. సింగపూర్ పర్యటన నుంచి తిరిగి వచ్చిన వెంటనే చంద్రబాబు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సీఎస్, డీజీపీలతో సమీక్ష నిర్వహించి, నిష్పాక్షిక విచారణకు సీనియర్ ఐపీఎస్ అధికారిని నియమించారు. మరోవైపు, ఈ కేసుపై దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను హైకోర్టు విచారిస్తుండగా, తదుపరి విచారణ జూన్ 29కి వాయిదా పడింది.

## ఫొటో కోసం ప్రాధేయపడాల్సిన అవసరం లేదు.. ట్రంప్‌నకు మెలోని కౌంటర్

- మొదటి పేజి తరువాయి

వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది. ఆయన వ్యాఖ్యల్ని మెలోని ఖండించారు. తానెప్పుడూ ఫొటో కోసం ప్రాధేయపడలేదని పేర్కొన్నారు. ఇలా చెప్పుకోవడం ట్రంప్‌నకు ఇదేం కొత్తకాదంటూ మండిపడ్డారు. ఇటాలియన్ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన జీ7 శిఖరాగ్ర సమావేశంలో జార్జియా మెలోని తనతో ఫొటో దిగడానికి వేడుకున్నారని ట్రంప్ అన్నారు. ఆమె పట్టుబట్టడంతో జాలిపడి ఫొటో దిగడానికి అంగీకరించానని పేర్కొన్నారు. ట్రంప్ వ్యాఖ్యలను ఆమె తోసిపుచ్చారు. తాను గానీ, ఇటలీ దేశం గానీ ఎవరినీ బతిమిలాడవని స్పష్టం చేశారు. మిత్రదేశాల పట్ల ట్రంప్ ఇలా ప్రవర్తించడంపై విచారం వ్యక్తం చేశారు. ట్రంప్ వ్యాఖ్యలు తమ ప్రధానిని అవమానించేలా ఉన్నాయని పేర్కొంటూ ఆ దేశ విదేశాంగ మంత్రి ఆంటోనియో తజాని తన అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆయన జూన్ 21, 22 తేదీల్లో అమెరికాలో పర్యటించాల్సి ఉంది. గతంలో పోప్ వ్యవహారంలోనూ ట్రంప్, మెలోని మధ్య విభేదాలు తలెత్తాయి. ఇరాన్‌తో యుద్ధాన్ని వ్యతిరేకించిన పోప్ వ్యాఖ్యలను ట్రంప్ తప్పుబడుతూ.. వామపక్ష తీవ్రవాదులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదంటూ మెలోని ఖండించారు. ఇరాన్ విషయంలో తన చర్యలను విమర్శించడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్.. ఆమెకు ధైర్యం లేదని విమర్శించారు.

# వరి సాగు నుండి ఆయిల్ పామ్ వైపు - రైతు అవగాహన సదస్సు

**కొవ్వూరు, పెన్ పవర్, జూన్ 19:** మండలంలోని పెనకనమెట్ట గ్రామంలో శుక్రవారం "ఈఎల్-ఎన్ఐఎన్ఓ ప్రభావంపై ప్రత్యామ్నాయ పంటల సాగు" అనే అంశంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించబడింది. వరి సాగు నుండి ఆయిల్ పామ్ వైపు రైతులను మళ్లించడం, సాగులో ఎదురయ్యే రిస్క్ తగ్గించడంపై ఈ సదస్సులో చర్చించారు. హార్టికల్చర్ అధికారి పి.లావణ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాతావరణ మార్పులపై కీలక విషయాలు వివరించారు. ఈ శాస్త్ర కాలంలో పసిఫిక్ మహాసముద్రం వేడెక్కడం వల్ల మన దగ్గర వర్షాలు 20-30 శాతం తగ్గే అవకాశాలు ఉన్నాయని, 2026 జూన్ నెలలో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. కావున రైతులు వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో సాగు చేసే పంటల వైపు దృష్టి సారించాలని కోరారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలను వివరిస్తూ, బిందు సేద్యం ద్వారా నీటి వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో




నవభారత్ ఏరియా మేనేజర్ డాక్టర్ పి.చైతన్య, ఫీల్డ్ మెన్ లీలాబాబు, పెనకనమెట్ట వి.హెచ్.ఏ వై.విద్యాసాగర్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# గ్రామాలను కమ్మేసిన మద్యం మాఫియా..




- గల్లీకో బెల్ట్ దుకాణం.. యువత భవిష్యత్తు ప్రమాదంలో..
- ఎక్సైజ్ మౌనం.. మద్యం మాఫియా జోరు..
- అక్రమ విక్రయాలతో గ్రామాల్లో మద్యం ఏరులు..
- చర్యలు శూన్యం.. ప్రజల్లో తీవ్ర ఆగ్రహం..

**ఎటపాక, జూన్ 19 (పెన్ పవర్ :**
ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చే మద్యం విక్రయాలు చట్టబద్ధమైన దుకాణాలకే పరిమితం కావాల్సి ఉండగా, ఎటపాక మండలంలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాల్సిన వ్యవస్థలు నిష్క్రియంగా మారాయనే ఆరోపణల మధ్య గ్రామాగ్రామాన బెల్ట్ దుకాణాలు యథేచ్ఛగా నడుస్తున్నాయి. ఫలితంగా మద్యం అందుబాటు విపరీతంగా పెరిగి యువత మద్యానికి బానిసలవుతుండగా, కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక శాంతి, కుటుంబ వ్యవస్థ, యువత భవిష్యత్తుపై ఈ అక్రమ మద్యం విక్రయాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో గుడి, బడి, కాలనీ అనే తేడా లేకుండా బెల్ట్ దుకాణాలు బహిరంగంగానే కొనసాగుతున్నాయి. మద్యం దుకాణాల నుంచి పెద్ద ఎత్తున మద్యం సరఫరా అవుతుండగా, కిరాణా దుకాణాలు, పాన్ దుకాణాలు, చిన్నచిన్న వ్యాపార కేంద్రాలు కూడా అక్రమ మద్యం విక్రయ కేంద్రాలుగా మారిపోయాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి సీసాపై అదనపు ధర వసూలు చేస్తూ ప్రజల జేబులను గుల్ల చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. మద్యం దుకాణాల్లో దొరకని కొన్ని రకాల మద్యం కూడా బెల్ట్ దుకాణాల్లో సులభంగా లభిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. గ్రామాల్లో అడుగడుగునా మద్యం లభిస్తుండటంతో యువత మద్యం వైపు ఆకర్షితులవుతున్నారు. మద్యం మత్తులో ఘర్షణలు, దాడులు, కుటుంబ కలహాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ విక్రయాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా సంబంధిత శాఖల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తనిఖీలు లేకపోవడం, చర్యలు కనిపించకపోవడం, అక్రమ వ్యాపారం నిరాటంకంగా కొనసాగడం వెనుక అధికార యంత్రాంగం వైఫల్యం ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి.


గ్రామాల్లో బెల్ట్ దుకాణాల విస్తరణతో మద్యం విక్రయాలు ఇంటింటికీ చేరిన పరిస్థితి నెలకొంది. ప్రజారోగ్యం, యువత భవిష్యత్తు, గ్రామీణ శాంతిభద్రతలను పక్కనపెట్టి అక్రమ వ్యాపారులు లాభాల కోసం చెలరేగిపోతుండగా, వారిని నియంత్రించాల్సిన అధికారులు మాత్రం మౌనం వీడకపోవడం పలు ప్రశ్నలకు దారి తీస్తోంది.

ఎటపాక మండలంలో కొనసాగుతున్న అక్రమ మద్యం విక్రయాలపై జిల్లా యంత్రాంగం, ఎక్సైజ్ ఉన్నతాధికారులు వెంటనే ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. బెల్ట్ దుకాణాలపై ఉక్కుపాదం మోపి, యువతను మద్యం బారినుంచి కాపాడాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు..

ప్రజల ప్రశ్న ఇదే...గ్రామాల్లో బెల్ట్ దుకాణాల దందా అందరికీ కనిపిస్తుంటే... అధికారులకు మాత్రం ఎందుకు కనిపించడం లేదు?..

# వైభవంగా గోవింద గిరి శ్రీవారి అభిషేక సేవ

**భక్తులకు నిత్య అన్నప్రసాద వితరణ కొనసాగింపు**



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 19 :**
పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం మండల పరిధిలోని ఐ. పోలవరం గోవిందగిరిపై తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్యక్షేత్రంలో శుక్రవారం శ్రీవారికి నిర్వహించే అభిషేక సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఆలయ ఇన్స్పెక్టర్ ఎ. శిరీష ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పార్థు స్వామి ,మణికంఠ స్వామి వేద మంత్రోచ్చారణల నడుమ అభిషేక సేవను నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు, ఆలయ సిబ్బంది, గోవిందగిరి శ్రీవారి సేవకులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవను వీక్షించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు, దాతల విరాళాలతో ప్రతిరోజూ నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు తమ పుట్టినరోజులు, పిల్లల జన్మదినాలు, పెద్దల తిథుల సందర్భంగా అన్నప్రసాద వితరణ నిర్వహించదలచిన వారు ఆలయ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు సహకరించాలని కోరారు.

# చెత్తను శుభ్రం చేస్తున్న సిబ్బంది



పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

**వై రామవరం,పెన్ పవర్,జూన్ 19:** మండలంలోని చవిటిదిబ్బల గ్రామంలో వ్యాపార కూడలి వద్ద రహదారి ప్రక్కనే ఉన్న చెత్తను, ప్లాస్టిక్ వ్యర్ధాలను శుక్రవారం తొలగించడం జరిగిందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

చవిటి దిబ్బలు వ్యాపార కూడలి వద్ద చెత్తను ప్లాస్టిక్ వ్యర్థాలను రహదారి డ్రైన్ లో పారబోస్తున్న సంఘటనపై శుక్రవారం పెన్ పవర్ దినపత్రికలో స్పందన లేని స్వర్ణ గ్రామ సిబ్బంది అనే శీర్షిక నా వార్తా కథనం వెలువడటంతో స్పందించిన సచివాలయం సిబ్బంది చెత్తను శుభ్రం చేయించడం జరిగిందని ఎంపీడీవో బాపన్న దొర తెలిపారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 19:** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21 ఆదివారం ఉదయం 6.00 గంటలకు రాజమహేంద్రవరంలోని కోటిలింగాల ఘాట్‌లో నిర్వహించే జిల్లా స్థాయి యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నుంచి నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా స్థాయి నుంచి గ్రామ సచివాలయ స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం లో 4,40,000 మంది యోగా సాధనలో పాల్గొనేలా లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకు 365 మంది యోగా మాస్టర్ ట్రైనర్లు, 9,996 మంది యోగా ట్రైనర్లు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి గ్రామ సచివాలయం, పాఠశాల, కళాశాల, ప్రభుత్వ కార్యాలయాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా, మండల స్థాయిల్లో 334 కేంద్రాల్లో నిర్వహించిన యోగా పోటీల్లో 2,067 మంది పాల్గొన్నారని తెలిపారు. అలాగే జిల్లా వ్యాప్తంగా 514 గ్రామ సచివాలయాల పరిధిలో నిర్వహించిన పోటీల్లో 13,194 మంది పాల్గొన్నారని చెప్పారు. ఈ పోటీల్లో విజేతలైన వారు జిల్లా స్థాయికి అక్కడ గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో తూర్పు గోదావరి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. యోగా జిల్లా నోడల్ అధికారి జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్ మాట్లాడుతూ జూన్ 21న కోటిలింగాల ఘాట్‌లో నిర్వహించే జిల్లా స్థాయి యోగా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు, సాధారణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో యోగా నోడల్ అధికారి, జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్, ఆయుష్ వైద్యులు డా.విజయ కుమారి, సీపీఓ ఎల్.అప్పలకొండ, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, వివిధ శాఖల జిల్లా, క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.





01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్(2026-27) జూన్ 20న తొలి విడత నిధుల విడుదల

- **జిల్లాలో 1,33,156 రైతు కుటుంబాలకు రూ.88.64 కోట్ల మేర లబ్ధి**
- **జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేశ్వరరావు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 19:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ పథకం ద్వారా భూమి కలిగిన రైతు కుటుంబాలకు ఏడాదికి రూ.20,000 ఆర్థిక సహాయం అందించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఇందులో భారత ప్రభుత్వ పీఎం కిసాన్ పథకం కింద రూ.6,000, రాష్ట్ర ప్రభుత్వ అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.14,000 చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు చెప్పారు.

ఈ పథకంలో భాగంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి విడతగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5,000, కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం కిసాన్ కింద రూ.2,000 చొప్పున మొత్తం రూ.7,000ను అర్హులైన ప్రతి రైతు కుటుంబం బ్యాంకు ఖాతాలో జూన్ 20వ తేదీన నేరుగా జమ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి, జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి పశ్చిమ బెంగాల్‌లోని తారకేశ్వర్ నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి నిధులను విడుదల చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కేలు)లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో జూన్ 20న ప్రతి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యుల ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రాల్లో మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 46,85,838 మంది రైతు కుటుంబాలకు రూ.3,125.47 కోట్లు విడుదల చేయగా, తూర్పు గోదావరి జిల్లాలో 1,33,156 మంది రైతు కుటుంబాలకు రూ.88.64 కోట్లు అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ నిధులు విడుదల చేయనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.



# అడ్డతీగల సి హెచ్ సి లో సికిల్ సెల్ అనీమియా పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం..

**అడ్డతీగల,పెన్ పవర్, జూన్ 19:**స్థానిక అడ్డతీగల సామజిక ఆరోగ్య కేంద్రంలొ సికిల్ సెల్అనీమియా పై డాక్టర్ పి. మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

సమాజంలో సికిల్ సెల్ అనీమియా పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, సరైన సమయంలో గుర్తిస్తే ఈ వ్యాధిని సమర్ధవంతంగా ఎదుర్కోవచ్చని, హాస్పిటల్ మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ పి. మహేష్ రెడ్డి అన్నారు. హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక అవగాహన సదస్సులో డాక్టర్ మహేష్ రెడ్డి పాల్గొని,

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా అనేది వంశపారంపర్యంగా వచ్చే రక్తహీనత సమస్య అని, దీనివల్ల రక్తంలోని ఎర్ర రక్తకణాలు గుండ్రంగా ఉండటానికి బదులు కొడవలి ఆకారంలోకి మారుతాయన్నారు. దీనివల్ల శరీర భాగాలకు ఆక్సిజన్ సరఫరా తగ్గి తీవ్రమైన నొప్పులు, అలసట వస్తాయని వివరించారు. ?ప్రముఖ పిడియాట్రిషన్ డాక్టర్ హర్ష మాట్లాడుతూ పిల్లల్లో ఈ వ్యాధి లక్షణాలను ముందే గుర్తించడం చాలా కీలకమన్నారు. తరచూ జ్వరం రావడం, చేతులు, కాళ్ళల్లో వాపులు, తీవ్రమైన కీళ్ళ నొప్పులు, ఎదుగుదల లోపించడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు మరియు పుట్టిన పిల్లలకు ప్రారంభంలోనే స్క్రీనింగ్ పరీక్షలు చేయించడం ద్వారా ఈ వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చని ఆయన తెలిపారు.



హాస్పిటల్ కౌన్సిలర్ నారే. వాసు మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు మరియు వారి కుటుంబ సభ్యులకు మానసిక ధైర్యం ఎంతో అవసరమన్నారు. పెళ్ళికి ముందే యువతీ యువకులు హెచ్.బి. ఎలెక్ట్రోఫోరెసిస్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా రాబోయే తరాలకు ఈ వ్యాధి సంక్రమించకుండా ఆపవచ్చని కౌన్సిలింగ్ ఇచ్చారు. బాధితులు అధైర్యపడకుండా హాస్పిటల్‌లో లభించే ఉచిత కౌన్సిలింగ్, వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.?ఈ అవగాహన శిబిరంలో భాగంగా హాస్పిటల్‌లో ఉచిత రక్త పరీక్షలు మరియు ఉచిత కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని మహేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లొ ఆస్పత్రి సిబ్బంది నీలిమ, బాపనమ్మ, నాగమణి,శేఖర్,దేవుడు,విజయ, అమ్మాజీ, ఊహ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# గుబ్బల మంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి







**పెన్ పవర్ జంగారెడ్డిగూడెం, జూన్ 19:**ఏలూరు జిల్లా బుట్టాయిగూడెంలోని ప్రసిద్ధ గుబ్బల మంగమ్మ అమ్మవారిని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి, కమిషన్ సభ్యులు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య వారికి ఘన స్వాగతం పలికి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

అంతకుముందు గిరిజన ప్రజలు, గిరిజన మహిళలు సంప్రదాయ నృత్యాలతో ఎస్టీ కమిషన్ చైర్మన్‌తో పాటు కమిషన్ సభ్యులకు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా సోళ్ల బొజ్జిరెడ్డి మాట్లాడుతూ, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గుబ్బల మంగమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, గిరిజనుల అభ్యున్నతి, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యాన్ని ఆలయ నిర్వాహకులు వివరించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. దేవస్థాన అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యులు కాకి లక్ష్మి, గొర్లె సునీత, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్, ఆలయ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మలకపల్లిలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్



**తాళ్ళపూడి, పెన్ పవర్, జూన్ 19:**మలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జూన్ 16 నుండి జూలై 31, 2026 వరకు "స్టాప్ డయేరియా" క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ పి.అన్నపూర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం (0-59 నెలలు) చిన్నారులలో డయేరియా(విరేచనాలు), డీహైడ్రేషన్ వల్ల ఏ ఒక్కరు చనిపోకూడదు అనే ఉద్దేశంతో ప్రారంబించడం జరిగింది. ఈ కార్యక్రమం వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, విద్యాశాఖ, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో జరుగుతుంది. దీనిలో బాగంగా అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలల్లో పిల్లల తల్లులకు, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం, తాగునీటి శుభ్రతపై అవగాహన కల్పిస్తారు. ఆశాలు, ఏఎన్ఎంలు, సీహెచ్ఓలు ప్రతి ఇల్లూ తిరిగి 0-59 నెలల పిల్లలను గుర్తించి, ప్రతి తల్లికి రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ మాత్రలు ఉచితంగా అందించి, ఓఆర్ఎస్ ద్రావణం కలిపే విధానాన్ని, జింక్ మాత్రల ఉపయోగాన్ని తల్లులకు వివరిస్తారు. అన్ని ఆరోగ్య మందిరాలు, పాఠశాలల్లో ప్రత్యేకంగా ఓఆర్ఎస్-జింక్ కార్నర్లను ఏర్పాటు చేస్తారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా విరేచనాల(డయేరియా) కేసులు కనిపిస్తే వెంటనే పీహెచ్‌సీకి రిఫర్ చేసి ఉచితంగా వైద్యం అందిస్తారు. కనుక చిన్నారుల ప్రాణాలు తీసే డయేరియా మహమ్మారి నిర్మూలనకు తల్లులందరూ, మా సిబ్బందికి సహకరిస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, సిబ్బంది అంతా బాధ్యతగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డాక్టర్ పి.అన్నపూర్ణ కోరారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

**ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి ఈ స్వరాజ్య లక్ష్మీ,**





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 19:**నషా ముక్త్ భారత్ సప్తాహ కార్యక్రమాలలో భాగం గా జూన్ 17 నుండి జూన్ 26 వరకు కార్యక్రమాలు నిర్వహిస్తుండగా ఈ రోజు మాదక ద్రవ్యాల అక్రమ వినియోగం అనే అంశం పై పెంటపాడు లో గల డీ ఆర్ గోయెంకా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమం లో ఆమె ముఖ్య అతిథి గా పాల్గొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండి చదువు పై దృష్టిని సారించి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకుని కష్టపడి చదువుకుని వారి వారి లక్ష్యాలను చేరుకొని మంచి పేరు తెచ్చుకోవాలని శ్రీమతి స్వరాజ్యలక్ష్మి సూచించారు. గంజాయి తదితర మత్తు పదార్థా లకు అలవాటు పడితే కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలకు, డ్రగ్స్ కు ఆకర్షితులు కాకుండా ఉండాలని లేనియెడల వారి యొక్క ఉజ్వల భవిష్యత్తు నాశనమవుతుందని ఆమె తెలియజేశారు. ఈరోజు ఆమె డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు సమాజంలో వారి యెడల కలిగే ఆ గౌరవం తదితర విషయాలపై ఆమె విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థులచే మత్తు పదార్థాలను అక్రమం గా వినియోగించబోమని ప్రతిజ్ఞ చేయించారు. అనంతం కళాశాల నుండి ర్యాలీ నిర్వహించి మత్తు పదార్థాల అక్రమ వినియోగం కి వ్యతిరేకం నినాదాలు చేయించి మానవ హారం ఏర్పాటు చేశారు.

డీఆర్ గోయెంకా డిగ్రీ కళాశాల నందు ఈరోజు నిర్వహించిన అవగాహన సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శ్రీమన్నారాయణ, ఈగల్ కమిటీ కోఆర్డినేటర్ పి రామ చంద్రుడు, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్ ఐ ఎ క్యూ సి కోఆర్డినేటర్ శ్రీమతి రత్నం ఎక్సైజ్ హెచ్ ఆర్.దొరబాబు మరియు సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కేవీకే ఎన్ఎఫ్‌డీబీ ఆధ్వర్యంలో చేపలు, రొయ్యల వ్యాధులపై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభం






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 19:**డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం అనుబంధ కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె), వెంకటరామన్నగూడెం ఆధ్వర్యంలో నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు ఆర్థిక సహకారంతో "చేపలు మరియు రొయ్యల వ్యాధులు, నిర్ధారణ పరికరాలు మరియు నిర్వహణ పద్ధతులు" అనే అంశంపై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం నేడు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం జూన్ 19 నుండి 23, 2026 వరకు నిర్వహించబడనుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. కె. ధనుంజయ రావు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, దేశంలో మత్స్య మరియు ఆక్వాకల్చర్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, అయితే చేపలు మరియు రొయ్యల సాగులో వ్యాధుల ప్రబలత రైతులకు భారీ ఆర్థిక నష్టాలను కలిగిస్తోందని పేర్కొన్నారు. వ్యాధులను ముందుగానే గుర్తించి, శాస్త్రీయ పద్ధతుల ద్వారా నివారించడం ద్వారా మాత్రమే స్థిరమైన ఉత్పత్తి మరియు అధిక ఆదాయాన్ని సాధించవచ్చని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పాల్గొనేవారు ఆధునిక వ్యాధి నిర్ధారణ పద్ధతులు, బయోసెక్యూరిటీ చర్యలు మరియు సమర్థవంతమైన నిర్వహణ విధానాలపై అవగాహన పొందుతారని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న విస్తరణ సంచాలకురాలు డా. సి.హెచ్.రూత్ మాట్లాడుతూ, రైతులు మరియు మత్స్యకారులకు శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేయడంలో కృషి విజ్ఞాన కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ఆక్వాకల్చర్ రంగంలో ఎదురవుతున్న వ్యాధి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని అన్నారు.

విద్యార్థి వ్యవహారాల డీన్ మరియు విశ్వవిద్యాలయ గ్రంథాలయాధికారి డా. సి. మధుమతి మాట్లాడుతూ, చేపలు మరియు రొయ్యల ఆరోగ్య నిర్వహణలో ఆధునిక నిర్ధారణ సాంకేతికతల ప్రాధాన్యతను వివరించారు. బఫెలో రీసెర్చ్ స్టేషన్, వెంకటరమన్నగుడెం ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఒ హెడ్ డాక్టర్ కె. ఆనంద్ రావు మాట్లాడుతూ, వ్యవసాయ అనుబంధ రంగాలలో మత్స్యపరిశ్రమ ప్రాధాన్యతను వివరించి, శాస్త్రీయ పద్ధతుల ద్వారా రైతులు అధిక లాభాలను పొందవచ్చని సూచించారు. రొయ్యలలో వైట్ స్పాట్ సిండ్రోమ్, చేపలలో బాక్టీరియల్ వ్యాధులు వంటి సమస్యలపై పరిశోధన అవసరమని, ఈ శిక్షణ ఇందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

కోర్స్ డైరెక్టర్, సీనియర్ సైంటిస్ట్ ఒ హెడ్ డాక్టర్ సి.హెచ్. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఈ శిక్షణలో వ్యాధుల రకాలు, ఆధునిక నిర్ధారణ పరికరాల వినియోగం, బయోసెక్యూరిటీ, నీటి నాణ్యత నిర్వహణ, ప్రోబయోటిక్స్, ఇమ్యూనోస్టిమ్యులెంట్ల వినియోగం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తామని తెలిపారు. కోర్స్ కో-డైరెక్టర్ డాక్టర్ ఎ. దేవివరప్రసాద్ రెడ్డి మరియు కోఆర్డినేటర్లు డాక్టర్ ఇ. రేఖ, డాక్టర్ కె. అర్చనలు ఈ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో చేపలు మరియు రొయ్యల ప్రధాన వ్యాధులు, వాటి లక్షణాలు, వ్యాధి నిర్ధారణకు ఉపయోగించే ఆధునిక పరికరాలు, ప్రయోగశాల సాంకేతికతలు, బయోసెక్యూరిటీ చర్యలు, నీటి నాణ్యత నిర్వహణ, వ్యాధి నివారణ మరియు నిర్వహణ వ్యూహాలపై నిపుణులు శిక్షణ అందించనున్నారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు సహకరిస్తున్న ఎన్ఎఫ్‌డీబీ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పవర్ ఫ్యాక్టర్ని వెంటనే తొలగించాలి. ఆక్వారైతులను ఆదుకోవాలని డిమాండ్.

నియోజకవర్గ ఇంచార్జి రఘురాం



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 19:**కూటమి ప్రభుత్వ పరిపాలనలో రైతుల పరిస్థితి చులకనగా ఉంది.

రైతులను ఆదుకోవాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందిస్తే వెంటనే కంగారు పడి రైతుల గురించి ఈ ప్రభుత్వం ఒక స్టేట్మెంట్ విడుదల చేయడం ఎప్పుడు జరుగుతున్నదే. ఇటీవల ఆక్వారైతులు, ఆక్వారైతు సంఘ నాయకులు జగన్మోహన్ రెడ్డిని కలిసి ఈ కూటమి ప్రభుత్వ హయాంలో పడుతున్న ఇబ్బందులు గురించి చెప్పుకున్నారు. అలాగే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేసి వారికి జరిగిన మేలుల గురించి గుర్తుచేశారు.దీని మీద జగన్మోహన్ రెడ్డి వెంటనే ఫీడ్ సీడ్ ధరలు తగ్గించాలని లేకపోతే ఆక్వా రైతుల తరపున ఉద్యమం చేస్తామన్నారు. దాంతో వెంటనే నిన్న సాయంత్రం చంద్రబాబు ఆక్వా అధికారులతో సమావేశమై పెంచిన 10 రూపాయల ఫీడ్ ధరకు 2 రూపాయలు తగ్గించారు. ఫీడ్ ముడి సరుకులు తగ్గినా పెరిగినా కూడా ధరను పెంచుతూనే ఉన్నారు. ముడి సరుకు ధర పెరిగింది కాబట్టి పెంచామని చెప్పుకునే నాయకులు మొన్నటివరకు తగ్గినప్పుడు ఎందుకు ఫీడ్ ధర తగ్గించాలని డిమాండ్ చేయలేదో చెప్పాలి.

గత ప్రభుత్వ హయాంలో ముడి చెరువు పెరిగిందని ఫీడ్ ధరలను పెంచితే వెంటనే రోల్ బ్యాక్ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కింది.

0.92 నుండి 0.95 వరకు పెట్టిన పవర్ ఫ్యాక్టర్ ని వెంటనే తొలగించాలి. ఆక్వారైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదు.

* ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఈ. స్వరాజ్యలక్ష్మి.





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 19:** తాడేపల్లిగూడెం ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేయరాదని అట్లు చేసిన యెడల క్రిమినల్ కేసులు పెట్టబడునని అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేసి సాధారణ ప్రజానీకానికి ఏ విధమైన ఇబ్బంది కలుగజేయరాదని ఆమె కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం అలవాటు ఉన్నవారు ప్రభుత్వం అనుమతించిన పర్మిట్ రూముల్లో గాని ఎవరి ఇంటి వద్ద వారే గాని సేవించవచ్చునని అట్లుగాక అనుమతి లేని బహిరంగ ప్రదేశాల్లో దాబాల్లో ఇతర ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై ఆరు దొరబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# కొవ్వూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా సీహెచ్.ఎస్.వెంకట రెడ్డి బాధ్యతల స్వీకరణ




**కొవ్వూరు, పెన్ పవర్, జూన్ 19:** కొవ్వూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా సీహెచ్.ఎస్.వెంకట రెడ్డి శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఆయన పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీఓగా సేవలందించారు. అక్కడ ఆయన కనబరిచిన ప్రతిభ, ఉత్తమ సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం ఆయనకు ఎంపీడీఓగా పదోన్నతి కల్పిస్తూ కొవ్వూరుకు బదిలీ చేసింది. ఈ రోజు ఉదయం కొవ్వూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకున్న నూతన ఎంపీడీఓ వెంకట రెడ్డికి కార్యాలయ సూపరింటెండెంట్ సత్యనారాయణ, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ సీహెచ్.ఎస్.వెంకట రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ పారదర్శకంగా అందిస్తామన్నారు. మండల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది నిబద్ధతతో పనిచేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కారుమూరి సునీల్ అరెస్టును ఖండించిన వైసీపీ శ్రేణులు




**ఏలూరు జూన్ 19 పెన్ పవర్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కారుమూరి సునీల్ కుమార్ అరెస్టును ఖండిస్తూ శుక్రవారం ఏలూరు పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కక్ష పూరితంగా వేధిస్తూ అక్రమ అరెస్టులు చేయడాన్ని ఏలూరు జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ మామిళ్ళపల్లి జయప్రకాష్,ఉంగుటూరు నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయ రాజు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రతి పల్లెలో బెల్ట్ షాపులు, మద్యం షాపుల్లో అధిక ధరలకు అమ్మకాలు, వాటిని ప్రశ్నిస్తున్నందుకు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు.

# మోహనాపురంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**గంగవరం, పెన్ పవర్, జూన్ 19:** గంగవరం మండలం మొహనాపురం గ్రామంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి ఆదేశాల మేరకు ఈ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దూర ప్రాంతాల్లో నివసిస్తూ వైద్య సేవలు పొందేందుకు ఇబ్బందులు పడుతున్న గిరిజన, గ్రామీణ ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. గంగవరం మండలంలోని ఏడు గ్రామాల్లో ఈ నెల షెడ్యూల్ ప్రకారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మొహనాపురం గ్రామంలో జరిగిన ఈ వైద్య శిబిరాన్ని మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరానికి హాజరైన రోగులను వైద్యులు పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మద్దేటి వెంకటరెడ్డి, రాంబాబు, మద్దివీటి శివరామ భూపతి దేవ్, నేసం కన్నయ్య, బుర్రే రాజా, ఏఎన్ఎం రత్నకుమారి, డాక్టర్ నిఖిత్, జీఎఎన్ఎం చిట్టి, ఫార్మసిస్ట్ స్వర్ణ, ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బంది నాని, ఆశా వర్కర్ సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# రిఫర్ చేసి వదిలించుకోవటం కాదు



* రోగులు కోలుకున్నాక డిశ్చార్జ్ చేయండి
* ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**ఏలూరు జూన్ 19 పెన్ పవర్:** ఏలూరు సర్వజన ఆసుపత్రి అంటే ప్రజలకు భరోసా పెరిగేలా చర్యలు చేపట్టండి": వైద్య అధికారులకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు.

ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జి. శ్యామల శుక్రవారం ఉదయం దుగ్గిరాల్లోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసారు. ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అనాటమి విభాగం హెచ్వోడీగా పనిచేస్తున్న శ్యామల గారిని ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ గా నియమిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అంటే ఎన్నో ఏళ్లుగా చుట్టుపక్కల అనేక గ్రామాల నుంచి ఎంతోమంది పేద మధ్య తరగతి ప్రజలు వైద్యం కోసం, అత్యవసర వైద్య సేవల కోసం ఎంతో నమ్మకంతో వస్తుంటారని, అయితే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కళాశాల గా రూపాంతరం చెందిన తరువాత ఇక్కడ వైద్య సేవల కన్నా పేషంట్లను విజయవాడ గుంటూరుకు రిఫర్ చేస్తున్న ఘటనలే ఎక్కువగా జరుగుతున్నాయని తీవ్ర విమర్శలు ఎదుర్కొంటుందని, ఈ అంశాన్ని ఒక సవాలుగా తీసుకుని పేషెంట్లను రిఫర్ చేసి పంపించేయడం కాకుండా అటువంటి మెరుగైన వైద్య చికిత్సలను ఇక్కడే అందించి ప్రజలకు అండగా నిలిచే విధంగా, ఏలూరు జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అంటే ప్రజలకు మరింత భరోసా కల్పించేలా కృషి చేయాలని సూచించారు.

# దుగ్గిరాల ఫ్లైఓవర్ వద్ద కాన్వెక్స్ మిర్రర్స్ ఏర్పాటు



**ఏలూరు జూన్ 19 పెన్ పవర్ :** రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో దుగ్గిరాల ఫ్లైఓవర్ వద్ద కాన్వెక్స్ మిర్రర్స్ శుక్రవారం ఏర్పాటు చేశారుదుగ్గిరాల ఫ్లైఓవర్ కింద,సర్వీస్ రోడ్ల నుండి హైవేకి అనుసంధానమయ్యే మార్గంలో విజిబులిటీ లోపించడం వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఇక్కడ కాలేజీ బస్సు ప్రమాదం వంటి దురదృష్టకర సంఘటనలు జరిగిన నేపథ్యంలో, ప్రజల ప్రాణరక్షణే ధ్యేయంగా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజ్ యాజమాన్యంతో సమన్వయం చేసుకుని, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న దుగ్గిరాల ఫ్లైఓవర్ కింద అత్యాధునిక 'కాన్వెక్స్ మిర్రర్స్ ఏర్పాటు చేశారు. మలుపుల వద్ద మరియు హైవేకి ఎక్కే మార్గాల్లో వాహనదారులకు అవతలి వైపు నుండి వస్తున్న వాహనాలు స్పష్టంగా కనిపించేలా చేయడం. బ్లైండ్ స్పాట్స్ ని తొలగించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను మరియు సంఖ్యను తగ్గించడం. సామాజిక బాధ్యతతో సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ వారు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు మరియు విద్యా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు

ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు ఏలూరు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు డెంటల్ కళాశాల సిబ్బంది

ఏఈ మహేష్ డి టి ఆర్ బి ఎన్ హెచ్16 పీఆర్ఓ రామరాజు సెయింట్ జోసెఫ్ డెంటల్ నర్సింగ్ కాలేజ్ ప్రతినిధులు రెవ. ఫాదర్ పి. జాకబ్ కరస్పాండెంట్

రెవ. ఫాదర్ కె. జోసెఫ్ అడ్మినిస్ట్రేటర్, రెవ. ఫాదర్ రాజు కరస్పాండెంట్, సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్డా. ఎన్. స్లీవా రాజు ప్రిన్సిపల్, డా. ఎ. అనూరాధ, డా. ఎ. అరుణ్ వైస్ ప్రిన్సిపల్స్ డా. ఎం. పావన సంధ్య ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. టి. ప్రశాంత్, ఏపీవో పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ సిబ్బంది మరియు రోవర్స్ బృందం. పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు

## ఎమ్మెల్యే రూ.10వేలు ఆర్థిక సహాయం



**ఏలూరు జూన్ 19 పెన్ పవర్** దెందులూరు మండలం లోని కాశీ కాలనీకి చెందిన వృద్ధురాలు తోట సోమమ్మ ఆమె కుమార్తె చుక్కారమణ కి చెందిన ఇల్లు రేకుల షెడ్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించగా బాధితులు ఆర్థికంగా నష్టపోయారు. దీంతో సమాచారం అందుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఘటన ప్రాంతానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. వారికి అండగా నిలుస్తూ తక్షణ సహాయంగా రూ10,వేల ఆర్థిక సహాయాన్ని అందించడంతోపాటు ప్రభుత్వం తరఫున 50 కేజీల బియ్యాన్ని, నిత్యవసర వస్తువుల కిట్టును కూడా అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా బాధితులు తమకు అండగా నిలిచిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో దెందులూరు సహకార సొసైటీ చైర్మన్ గారపాటి కొండయ్య చౌదరి, తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, దెందులూరు గ్రామ పార్టీ అధ్యక్షులు బీసీ నాయకులు ఇప్పిలి వెంకటేశ్వరరావు , జిల్లా తెలుగుదేశం కమిటీ సభ్యులు తిలక్, దెందులూరు ఎమ్మార్వో బత్తిన సుమతి మండల పరిషత్ సూపరింటెండెంట్ భీమరాజు,పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర యూనిఫామ్స్ పంపిణీ.. ఎంఈఓ శ్రీనివాసరావు.



**అడ్డతీగల పెన్ పవర్,జూన్ 19;** సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ లో భాగంగా విద్యార్థులకు శుక్రవారం యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం ఎంఈఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో ఉన్న 94 పాఠశాలలకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ లో భాగంగా విద్యార్థులకుయూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు ,నోటు పుస్తకాలు ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు, బెల్టు అందజేయడం జరిగిందని ఎంఈఓ శ్రీనివాస రావు తెలిపారు. మిగిలిన వస్తువులు తొందరలోనే పాఠశాలలకు పంపిణీ చేయుట జరుగుతుంది అని మండల విద్యాశాఖ అధికారి పి శ్రీనివాసరావు తెలియజేశారు.

# మలేరియా నిర్మూలనపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి





**జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్**

**గంగవరం /మారేడుమిల్లి, పెన్ పవర్, జూన్ 19 :**పోలవరం జిల్లాలో మలేరియా వ్యాధి ప్రబలకుండా నిర్మూలించే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మారేడుమిల్లి మండలంలోని కుడూరు గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించిన జాయింట్ కలెక్టర్ కుడూరు సబ్ సెంటర్, అంగన్‌వాడీ కేంద్రం, జీపీఎస్ పాఠశాల, మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల పరిషత్ కార్యాలయాలను పరిశీలించారు. ముందుగా కుడూరు సబ్ సెంటర్‌ను సందర్శించి పరిధిలోని గ్రామాలు, కుటుంబాల వివరాలను తెలుసుకున్నారు. గ్రామాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుని దోమల వ్యాప్తిని అరికట్టాలని అధికారులను ఆదేశించారు. జ్వరాలతో బాధపడుతున్న వారిని వెంటనే గుర్తించి రక్త నమూనాలు సేకరించి, మలేరియా నిర్ధారణ అయిన వారికి కోర్స్ మాత్రలు అందించాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం, జీపీఎస్ పాఠశాలను పరిశీలించి చిన్నారులకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పౌష్టికాహారం, పాలు, గుడ్లు, చెక్కీలు తదితర ఆహార పదార్థాలు అందించాలని ఆదేశించారు. అంగన్‌వాడీల్లో ఆటపాటలతో కూడిన బోధన ద్వారా చిన్నారుల్లో చదువుపై ఆసక్తి పెంచాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన జరగాలని, పాఠ్యపుస్తకాలు, విద్యా సామగ్రి అందుబాటులో ఉన్నాయా అనే విషయాలను ఆరా తీశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిరోజూ మెనూ ప్రకారం అమలు చేయాలని ఆదేశించారు. తదుపరి మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోజువారీ రోగుల సంఖ్య, నమోదవుతున్న జ్వర కేసుల వివరాలను తెలుసుకున్నారు. జ్వరాలతో వచ్చే రోగులకు వెంటనే పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతల వివరాలు, వైద్యాధికారులు, సిబ్బంది సంఖ్యపై కూడా ఆరా తీసిన జాయింట్ కలెక్టర్ ప్రజలకు వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది హాజరు, కార్యాలయ నిర్వహణ, దస్త్రాలను పరిశీలించారు. మలేరియా నిర్మూలనలో ఎవరైనా అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అలాగే దేవరపల్లి గ్రామంలోని వెదురు ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించి అక్కడ తయారవుతున్న ఉత్పత్తులు, మార్కెటింగ్ విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి. సరిత, తహసీల్దార్ అమ్మాజీ, డీఎంఓ భాస్కర్, ఇన్‌చార్జి ఎంపీడీవో రత్నకుమారి, ఏపీఎం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ప్రమాదానికి గురైన వివోఏలకు న్యాయం చేయాలి-సీఐటీయూ





**చింతూరు, పెన్ పవర్, జూన్ 19:** విధి నిర్వహణలో భాగంగా యోగ సాధన కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురైన వివోఏల పట్ల చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రదర్శించిన నిర్లక్ష్య వైఖరిని సీఐటీయూ పోలవరం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్, జిల్లా ఉపాధ్యక్షుడు పొడియం లక్ష్మన్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మోతుగూడెం సమీపంలోని పొర్బాయ్ డ్యామ్ వద్ద ప్రభుత్వం నిర్వహించిన యోగ కార్యక్రమంలో పాల్గొని ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా చింతూరు మండలానికి చెందిన వివోఏలు గౌర్రె చిన్నయ్య (గూడూరు), ఉయక నాగమణి (తుల్లగొండ) ప్రమాదానికి గురయ్యారని తెలిపారు. మార్గమధ్యంలో కోతులు బైక్‌పై దూకడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన వివోఏలకు ప్రభుత్వపరంగా సహాయం అందించాలని కోరుతూ సంఘం ప్రతినిధులు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని కలిసి వినతిపత్రం అందజేసిన సందర్భంగా, ఆయన చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని సీఐటీయూ నేతలు విమర్శించారు. విధి నిర్వహణలో భాగంగా ప్రయాణిస్తున్న సమయంలో జరిగిన ప్రమాదాన్ని ఆన్ డ్యూటీ ప్రమాదంగా పరిగణించి బాధితులకు వైద్య ఖర్చులు, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రయాణ భత్యాలు, ప్రమాద బీమా వంటి సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. బాధితులైన గౌర్రె చిన్నయ్య, ఉయక నాగమణిలకు తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రత్యేక సెలవులతో కూడిన వేతనం మంజూరు చేయాలని కోరారు. అలాగే వివోఏల సంఘం ప్రతినిధులతో అనుచితంగా మాట్లాడిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని వివోఏలందరికీ ప్రభుత్వ పరంగా గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. డిమాండ్లను ప్రభుత్వం, ఐటీడీఏ యాజమాన్యం పట్టించుకోకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన వివోఏలను లక్ష్మయ్య, రత్తయ్య, రమేష్, లెనిన్ తదితరులు పరామర్శించినట్లు తెలిపారు.ధ

## జిల్లా పరిషత్ హైస్కూల్ లో విద్యార్థులకు మత్తు మందుల కలుగు అనర్ధలా పై అవగాహనా సదస్సు







**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 19:**తాడేపల్లిగూడెం పట్టణం లో దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వహిస్తున్న దీక్ష డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ నష ముక్త్ భారత్ అభయాన్ వారోత్సవా ల లో భాగంగా జిల్లా పరిషత్ హైస్కూల్ నందు విద్యార్థులకు మత్తు మందుల వలన కలుగు అనర్ధలా పై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో దేవి ఎడ్యుకేషనల్ సోసైటీ ఫౌండర్ మల్లిపూడి మిత్ర మాట్లాడుతూ విద్యార్థులు అందరు క్రమశిక్షణ, మంచి అలవాట్లు తో వారి గమ్యం చేరుకోవాలని, గమ్యం చేరుకోవాలంటే దుర అలవాట్లుకు, మత్తు మందులుకు దూరంగా ఉండాలని, ఎవరైనా ప్రలోభ పెట్టిన, వాటి జోలికి పోకుండా ఆత్మ విశ్వాసం తో మంచి జీవనాన్ని సాగించాలని తెలిపారు.

సైకాలజిస్ట్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ దుర అలవాట్లుకు పాలుపడే వారులో చాలా మంది వత్తిడి కి గురై కొందరు, స్నేహితులు ప్రభావం తో కొందరు ఈ చెడు అలవాట్లు చేసుకుంటారని, విద్యార్థి దశ లో మీకు ఎటువంటి వత్తిడి ఉండదు కాబట్టి మీరు బాగా చదువుకుని మంచి పౌరులు గా తయారై దేశభివృధికి పాటుపడాలని తెలిపి, వారితో హాస్య యోగ చేయించారు.

స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులఅందరు మత్తు మందులు వైపు ఎవ్వరు వెళ్లకుండా మంచిగా చదువుకుని ఉన్నత మైన వ్యక్తులు గా ఎదగాలని, మనం జీవించే ప్రాంతం లో ఎవరైనా వ్యసన పరులు ఉంటే వారి కుటుంబ సభ్యులకు దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి అడ్రస్ ఇచ్చి వారిని వ్యసన విముక్తి లను చేయాలనీ సూచించారు. తదుపరి విద్యార్థుల తో మత్తు మందులు ల జోలికి పోమని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమం లో దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ కౌన్సిలర్ గంగరత్నం, ప్రకాష్, పి. నాగలక్ష్మి, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై గిరిజన రైతులు దృష్టి పెట్టాలి





**పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్**

**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్, జూన్ 19 :**ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలం కింద్రా గ్రామంలో నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ నేచురల్ ఫార్మింగ్ సిస్టమ్ సమావేశానికి జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు ఆర్థిక లాభాలు చేకూరడమే కాకుండా పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్య సంరక్షణకు కూడా ఎంతో దోహదపడుతుందని అన్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి స్థానికంగా లభించే సహజ వనరులతో సాగు చేయడం వల్ల ఖర్చులు తగ్గడంతో పాటు భూమి సారవంతంగా ఉంటుందని తెలిపారు. రానున్న తరాలకు ప్రకృతి వ్యవసాయాన్ని వారసత్వంగా అందించేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు పలు చర్యలు చేపడుతోందని, గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు, రైతుల ఆదాయ పెంపు, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. రైతులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. నేచురల్ ఫార్మింగ్ విధానంలో 30 రకాల విత్తనాలతో కూడిన 15 కిలోల బ్యాగ్‌ను సుమారు రూ. 900లకు అందుబాటులో ఉంచి రైతులకు అనుకూలమైన పంటల సాగుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులు ప్రకృతి వ్యవసాయ స్టాల్స్‌ను సందర్శించి, మినీ చెరువు, వివిధ రకాల మొక్కలు, ప్రకృతి వ్యవసాయ నమూనాలను పరిశీలించారు. అలాగే ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన 'ఎల్ నిన్యో' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ జి. పెద్దిరాజు, ఎంపీపీ జి. వెంకటలక్ష్మి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి కె. రామమోహన్ రావు, తహసీల్దార్ స్వామి, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి ఆర్. సుదర్శన్, స్థానిక నాయకులు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటలకు రైతులను ప్రోత్సహిస్తున్నాం

**పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్**





**గంగవరం, పెన్ పవర్, జూన్ 19** పోలవరం జిల్లాలో రైతుల భూముల్లో ఉద్యానవన పంటల సాగును మరింత విస్తరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం గంగవరం మండలం పెదగార్లపాడు గ్రామంలో రైతు కోసు కృష్ణ సాగు చేస్తున్న పామాయిల్ తోటను కలెక్టర్ పరిశీలించారు. తోట విస్తీర్ణం, నీటి వనరుల వినియోగం, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ, మల్చింగ్ విధానాలపై రైతు నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం నిర్దేశించిన లక్ష్యానికి అదనంగా మరో ఐదు శాతం మేర ఉద్యానవన పంటల విస్తరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు అందిస్తున్నట్లు తెలిపారు. ఐదు ఎకరాల లోపు ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు 100 శాతం ఉచిత డ్రిప్ ఇరిగేషన్ సదుపాయం కల్పిస్తున్నామని, ఐదు నుంచి పది ఎకరాల వరకు సాగు చేసే రైతులకు 70 శాతం రాయితీతో, పది ఎకరాలకు పైబడిన రైతులకు 50 శాతం రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉద్యానవన పంటల ద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు నీటి వినియోగ సామర్థ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ రకాల ఉద్యానవన పంటల సాగుకు రైతులను ప్రోత్సహిస్తూ అవసరమైన సాంకేతిక సహాయం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, పీహెచ్‌వో నరేంద్ర కుమార్, ఫినోలెక్స్ కంపెనీ జిల్లా కోఆర్డినేటర్ వెంకటరమణ, మండల వ్యవసాయ శాఖ అధికారి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## భీమవరంలో కూటమి రెండేళ్ల పాలన విజయోత్సవ సభకు భారీగా తరలి వెళ్లిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు

* తాడేపల్లిగూడెం లో అంబరానంటుతున్న పసుపు పండుగ



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 19:**తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో ఘనంగా ప్రారంభం అయిన మహానాడు వేడుకలు.
వేడుకలో పాల్గున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ ఉలవల మల్లికార్జున రావు, తాడేపల్లిగూడెం టిడిపి పరిశీలకులు జనార్దన్ రావు.
ఎన్టీఆర్ చౌక్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలో వేసి నివాళులర్పించారు.
అనంతరం 11క్లస్టర్ లో మహానాడు కార్యక్రమాలు ను ప్రారంభించిన వలవల మల్లికార్జునరావు.
నియోజకవర్గం లో 11క్లస్టర్ లో జరుగుతున్న మహానాడు కి భారీగా చేరుకున్న మహిళలు, తెలుగు తమ్ముళ్లు. పాల్గొన్నారు

## ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించండి...

* పాయం వెంకయ్య



**కూనవరం,పెన్ పవర్,జూలై 19.**ప్రతి ఒక్కరు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని బిజెపి యస్ టీ రాష్ట్ర మోర్చా నాయకులు పాయం వెంకయ్య అన్నారు.ఈ మేరకు ఒటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.చెడునుఓడించి,మంచిని గెలిపించేది ఓటు అనే ఆయుధమని ప్రజలు అందరు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నెల నుండి జులై పదిహేను వరకు ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఓటరు నమోదు కార్యక్రమంలో ప్రజలు, రాజకీయాపార్టీలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలనీ బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య పిలుపు నిచ్చారు.శుక్రవారం కూనవరం మండలంలోని 315, 314.నెంబర్ గల పెదర్కూర్, అభిచర్ల గ్రామాలలో ఓటర్ నమోదు కార్యక్రమంలో స్థానిక బిఎల్ ఓ అధికారులు అయిన పైదా రాజారావు,ఊర్మా వినోద్ లతో ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొని,స్థానికులతో మాట్లాడుతూ ఓటు లేని మనిషి కి విలువలేదని, ఓటు అనే ఆయుధంతో అభివృని సాధించ వచ్చాన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మినప శ్రీను,పాయం జోగారావు, వైసీపీ నాయకులు ఆసు అప్పారావు,ఏడుకొండలు ప్రజలు పాల్గొన్నారు.

## కారుమూరు సునీల్ అక్రమ అరెస్టు ను ఖండించిన వైసిపి...

* బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మరియదాసు



**కూనవరం,పెన్ పవర్,జూన్ 26.**కారుమూరు సునీల్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించిన వైసిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఆవుల మర్యాద దాసు.బీసీ సెల్ వైసిపి మండల అధ్యక్షుడు చిమ్మడి బోయిన మధు అధ్యక్షతన మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మరియదాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అక్రమంగా కారుమూరి సునీల్ ను అరెస్ట్ చేయడని ఖండిస్తూ ఇది ఒక పిరికిపందచర్యగా అభివర్ణించారు. బీసీలను అనగదొక్కాలని చేస్తున్న చర్యకు ప్రతి చర్యగా అంత పైకి లేస్తామని అన్నారు.మీరు ఎన్ని కుట్రలు చేసినా అలుపెరగకుండా అన్యాయంపై మా పోరాటం ఆగదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నెంబర్ అరవ వెంకట రామారావు,మహిళా అధ్యక్షురాలు కొమ్మని సునీత,చామంతుల వెంకన్న,మందా వెంకన్న, కట్టబోయిన వెంకటేశ్వరరావు, నందికొండ సత్తిపండు,మందా నరసింహారావు,బత్తుల వెంకటేష్, సంగుల సురేష్,చిలకం లక్ష్మణరావు,బీసీ నాయకులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ తో ఎమ్మెల్యే భేటీ



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జూన్ 19;** పోలవరం నియోజకవర్గం లో మౌలిక వసతులు కల్పన అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి తెలిపారు. శుక్రవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్యాంప్ కార్యాలయం బరింకలపాడులో స్వాగతం పలికి, విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని పూర్తి వివరాలను సేకరించినట్లు తెలిపారు. ఏజెన్సీ లో ఉన్న సమస్యలను ప్రభుత్వానికి నివేదిక ఇవ్వ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టి కమిషన్ సభ్యులు కాకి లక్ష్మి ,గొర్లె సునీత,, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు గుడెల్లి లక్ష్మీనారాయణ పి అంకంపాలెం ఎంపిటిసి నాలి శ్రీను ,పోలవరం నియోజకవర్గం టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు చాపా రవి, గిరిజన నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల నాటికి ఆలయాల అభివృద్ధి పూర్తి చేస్తాం






* గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై దేవాదాయ శాఖ కమిషనర్ సమీక్ష
* దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 19:**రానున్న గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు మెరుగైన ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఆలయాల అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్(ఎఫ్ఏసీ) కె.రామచంద్రమోహన్ తెలిపారు. శుక్రవారం తూర్పు గోదావరి జిల్లాలోని పలు పుష్కర ఘాట్లు, ఆలయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, పుష్కర స్పెషల్ ఆఫీసర్ రాహుల్ మీనా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల దేవాదాయ, రెవెన్యూ అధికారులతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రామచంద్ర మోహన్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు వచ్చే కోట్లాది మంది భక్తుల్లో సుమారు 70 శాతం మంది సమీప దేవాలయాలను కూడా దర్శించుకుంటారని చెప్పారు. ఈ నేపథ్యంలో తొమ్మిది ప్రముఖ దేవాలయాలతో పాటు ఘాట్లకు సమీపంలోని మరో 543 ఆలయాలను గుర్తించినట్లు తెలిపారు. వీటిలో 162 ఆలయాల అభివృద్ధి పనులకు ఇప్పటికే పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు, టెండర్ల ప్రక్రియ పూర్తయి 43 ప్రాంతాల్లో పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు. మిగిలిన ఆలయాల్లో అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు అవసరమైన క్యూ లైన్లు, షెల్టర్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల కల్పనతో పాటు ఆలయాల సుందరీకరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న క్యాపిటల్ వర్క్స్ అన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కరాల సందర్భంగా పిండప్రదాన కార్యక్రమాల్లో ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా నియంత్రించి, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలని కమిషనర్ సూచించారు. ఇందుకోసం స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే అన్నదాన కార్యక్రమాలు నిర్వహించే సంస్థలను ముందుగానే గుర్తించి, ప్రత్యేక పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రముఖ ప్రైవేటు ఆలయాలను గుర్తించి అక్కడ అవసరమైన ఏర్పాట్లపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, ఘాట్లు, ఆలయాల వద్ద సమగ్ర సీసీ కెమెరా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, అన్ని ఘాట్లలో హారతి కార్యక్రమాలు సమన్వయంతో నిర్వహించాలని, సంబంధిత అధికారులతో సంయుక్త తనిఖీలు నిర్వహిస్తూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ పుష్కరాల ఏర్పాట్లలో శాఖల మధ్య సమన్వయంతో అన్ని అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం పుష్కర స్పెషల్ ఆఫీసర్ రాహుల్ మీనా వివిధ శాఖల వారీగా చేపట్టిన ఏర్పాట్లపై వివరాలు వెల్లడించారు. రానున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తుల రద్దీ నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. పుణ్యస్నాన ఘాట్ల వద్ద భక్తుల రాకపోకలు, అన్నప్రసాద వితరణ, పిండ ప్రదాన కార్యక్రమాలు, పార్కింగ్, క్యూ లైన్ల ఏర్పాటు, అత్యవసర స్పందన చర్యలు తదితర అంశాలపై దేవాదాయ , రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలన నిర్వహించి, అవసరమైన సదుపాయాలు, లోటుపాట్లపై నివేదికను సమర్పించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో పుష్కర్ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్, మహేష్, సి ఐ శ్రీనాథ్, దేవాదాయ శాఖ అధికారులు వి.త్రినాథ్‌రావు, టి.దుర్గేష్, డి.ఎల్.వి. రమేష్‌బాబు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఈ.వి. సుబ్బారావు, ఏలూరు జిల్లా దేవాదాయ శాఖ అధికారి కూచిపూడి శ్రీనివాస్, పశ్చిమ గోదావరి జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎస్.హరి సూర్యప్రకాశ్ తహసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై సిపిఐ విజయవాడలో ధర్నా



-నాలుగు మండలాల రైతులకు సిపిఐ పిలుపు

**కూనవరం,పెన్ పవర్,జూలై 19.**రైతాంగ సమస్యలపై ఈనెల 30న విజయవాడ ధర్నా చౌక్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి రైతు సోదరులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కందుకూరి స్వర్ణ,సిపిఐ డివిజన్ కార్యదర్శి గుజ్జ మోహన్ రావు పిలుపునిచ్చారు.శుక్రవారం కూనవరంలోని పార్టీ కార్యాలయంలో డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము అధ్యక్షతన జరిగిన డివిజన్ కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడారు. గత రెండేళ్లుగా రాష్ట్రంలో రైతాంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని ఎన్నికల ముందు కూటమినేతలు గుప్పించిన రంగురంగుల హామీలు వాగ్దానాలు గద్దెనెక్కిన తర్వాత అటకెక్కాయని విమర్శించారు. పంటలకు కనీస మద్దతు ధర పెరగడం లేదు,సిండికేట్ మార్కెట్ మాయాజాలంలో చిక్కుకొని రైతులు నష్టపోతున్నారని అప్పుల ఊబిలో కూరుకుపోయి అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని,ఇక కౌలు రైతుల పరిస్థితి అయితే వర్ణనాతీతం వారికి ఏ ఒక్క బ్యాంకు వ్యవసాయ రుణాలు గాని,ఉద్యాన పథకాలు గాని అందడం లేదని అన్నారు.పాలకుల కళ్ళు తెరిపించడానికి రైతుల హక్కులు సాధించుకోవడానికి ఈ నెల 30వ తేదీన విజయవాడలో జరిగే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి ఎస్.కె రంజాన్, కూనవరం మండల కార్యదర్శి లంబు శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు జుట్టుక సూర్యచంద్రరావు,బుడిపిటి వెంకటేశ్వర్లు,వల్లభనేని సత్యనారాయణ,వరదా బ్రహ్మం, ఎడ్ల గణేష్,పుట్టి కృష్ణార్జునరావ్, కామేశ్వరరావు,ఎటపాక మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, గన్నవరం ఎంపీటీసీ కంటే రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు కొరత లేకుండా చూడండి అధికారులకు పోలవరం జిల్లా కలెక్టర్ ఆదేశాలు...






**అడ్డతీగల, పెన్ పవర్, జూన్ 19 :** అడ్డతీగల మండలంలో రైతులకు యూరియా, డి ఏ పి ఎరువులు కొరత లేకుండా ఎప్పటికప్పుడు పర్యేక్షించాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం అడ్డతీగల గ్రామంలోని ఎరువులు,డి ఏ పి ,మన గ్రోమోర్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కే.దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలో వ్యవసాయ రైతులకు ఎట్టి పరిస్థితుల్లో యూరియా, డిఎపి ,ఎరువులు కొరత లేకుండా ఎప్పటికప్పుడు సంబంధిత డీలర్లతో సంప్రదించాలని ఆయన అన్నారు. పోలవరం జిల్లాలో ఏపీ ఎఐ యం యాస్ యాప్ ద్వారా రైతులు ఎరువులు, డి ఏ పి విక్రయించే విధంగా, రైతులకు ఈ యాప్ పై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. మండలంలో ఎరువులు, డి ఏ పి కావలసిన రైతులు సంబంధిత మండలం లోని ఎరువుల షాపులకు వెళ్లి పట్టాదారు పాస్ పుస్తకాలు జిరాక్స్ కాపీ సమర్పించి ఎరువులు కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. ఎక్కడైనా ఎరువులు కొరతయున్న యెడల సంబంధిత మండల వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఎరువుల స్టాక్ రూమును జిల్లా కలెక్టర్ పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె. రామ్మోహన్ రావు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సావిత్రి ,తాసిల్దార్ తేజస్విని,ఎంపీడీవో కుమార్,మండల వ్యవసాయ శాఖ అధికారి శివ శ్రీనివాసరావు,ఆర్ ఎస్ కే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడే పూతి కుంట శివాలయం వద్ద యోగాంధ్ర కార్యక్రమం

**వై రామవరం, పెన్ పవర్, జూన్ 19:** మండలంలో చవిటి దిబ్బల పంచాయతీ పూతికుంట శివాలయం వద్ద శనివారం ఉదయం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

శనివారం ఉదయం ఏడు గంటలకు యోగాంధ్ర కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, స్వర్ణాంధ సిబ్బంది, యువత, ప్రజలు హాజరై యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాపన్న దొర ఒక ప్రకటనలో తెలియ జేశారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల కుటుంబ దత్తత కార్యక్రమం





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 19:**
రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో చదువుతున్న మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.ఎస్.రాజు ఆదేశాల మేరకు, అవ వాంబే కాలనీ రాజమహేంద్రవరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో "కుటుంబ దత్తత" కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ వైద్య మండలి మార్గదర్శకాల ప్రకారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా వైద్య విద్యార్థులు సమాజానికి మరింత చేరువై, కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు, సామాజిక–ఆర్థిక అంశాలు, జీవన విధానాలు మరియు ప్రజారోగ్య సమస్యలను ప్రత్యక్షంగా అధ్యయనం చేసే అవకాశం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు దత్తత తీసుకున్న కుటుంబాలను సందర్శించి, వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడంతో పాటు ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, పోషకాహారం, వ్యాధి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి డా.ఆర్.సురేంద్రబాబు, కమ్యూనిటీ మెడిసిన్ ప్రొఫెసర్ డా. బి. శ్రీనివాస్ నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.దీప్తి, డా. ప్రశాంత్ కుమార్, సీనియర్ రెసిడెంట్ డా.భరత్ రాజ్, సోషల్ సైన్సెస్ లెక్చరర్ ఎస్.ఎస్.మూర్తి, ప్రసన్న, శాస్త్రి, హెల్త్ ఎడ్యుకేటర్ ఆర్. శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ విజయ్, వైద్య విద్యార్థులు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సమాజ ఆరోగ్యాభివృద్ధికి వైద్య విద్యార్థులు బాధ్యతాయుతంగా సేవలందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అధ్యాపకులు అభిప్రాయపడ్డారు.

## చిన్నంపాలెం అటవీ ప్రాంతంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

* పది మంది అరెస్ట్.. రూ.15,820 నగదు స్వాధీనం

**గంగవరం, పెన్ పవర్, జూన్ 19 :**పోలవరం జిల్లా గంగవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిన్నంపాలెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై దాడి నిర్వహించి పది మందిని అదుపులోకి తీసుకున్నట్లు గంగవరం ఎస్ఐ వెంకయ్య తెలిపారు. గురువారం రాత్రి గంగవరం ఏఎస్ఐ వీర్రాజు మరియు సిబ్బంది ప్రత్యేక దాడులు చేపట్టారు.చిన్నంపాలెం గ్రామ సమీప అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న పది మంది వ్యక్తులను పోలీసులు పట్టుకుని వారి వద్ద నుంచి రూ.15,820 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై వెంకయ్య హెచ్చరించారు.

# ఆర్.డి.ఓ ఆధ్వర్యంలో ఐవిఆర్ఎస్ అవగాహన, శిక్షణా కార్యక్రమం



**తాళ్ళపూడి, పెన్ పవర్, జూన్ 19:**
ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సేవల పారదర్శకతలో భాగంగా తాళ్ళపూడి మండల కేంద్రంలో కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.ఆనందరావు ఆధ్వర్యంలో ఐవిఆర్ఎస్(ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్) పై ఒక ప్రత్యేక అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని రెవెన్యూ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను, అర్జీలను వేగంగా పరిష్కరించడానికి ప్రభుత్వ సేవలపై పౌరుల అభిప్రాయాలను తెలుసుకోవడానికి ఐవిఆర్ఎస్ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సిబ్బంది అందరూ ఈ సాంకేతికతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని ఆయన ఆదేశించారు. భూమి రికార్డుల పరిశీలన, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఫీడ్‌బ్యాక్, వివిధ ప్రజా సేవల పర్యవేక్షణలో ఈ విధానాన్ని ఎలా ఉపయోగించాలో ఈ శిక్షణలో సిబ్బందికి ప్రాక్టికల్‌గా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ లావణ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరం నియోజకవర్గంలో వేగవంతంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ

ఓటర్లు బీఎల్‌వోలకు సహకరించాలని ఈఆర్‌వో సూరపాటి ప్రశాంత్ కుమార్ పిలుపు



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 19 :**భారత ఎన్నికల సంఘం ఆదేశాలు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు రంపచోడవరం (ఎస్టీ) శాసనసభ నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ--2026 (ఎస్ఐఆర్--2026) కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతోందని ఓటరు నమోదు అధికారి, జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, జూన్ 15 నుంచి నియోజకవర్గంలోని 399 పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటి సర్వే నిర్వహిస్తూ ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చేపడుతున్నారని చెప్పారు. ఓటర్లు బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించి తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా దోషరహిత ఫోటో ఓటరు జాబితా రూపొందించడం, మరణించినవారు, శాశ్వతంగా వలస వెళ్లినవారు, డబుల్ ఎంట్రీలు ఉన్న ఓటర్ల పేర్ల తొలగింపు, 2026 జూలై 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన యువతను ఓటరు జాబితాలో చేర్చడం, ఓటర్ల వివరాల్లోని తప్పులను సరిదిద్దడం, ఫోటోల నాణ్యతను మెరుగుపరచడం వంటి లక్ష్యాలతో కార్యక్రమం కొనసాగుతున్నట్లు వివరించారు. జూన్ 19 నాటికి నియోజకవర్గంలో మొత్తం 2,78,518 మంది ఓటర్లు ఉండగా, 57,890 ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇది మొత్తం ఓటర్లలో 20.79 శాతానికి సమానమని పేర్కొన్నారు. అలాగే 483 ఫారాల డిజిటలైజేషన్ పూర్తయినట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా, చింతూరు సబ్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు.


## నేడే అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ తొలి విడత నిధుల విడుదల

రైతుల ఖాతాలకు రూ.28.16 కోట్ల జమ




**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జూన్ 19 :**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల కింద ఖరీఫ్--2026 తొలి విడత ఆర్థిక సాయం విడుదల కార్యక్రమం శనివారం (జూన్ 20) నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి కె. రామ్ మోహన్ రావు తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రంపచోడవరం సమీపంలోని పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 3 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష, జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ తదితరులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. పోలవరం జిల్లాలో అన్నదాత సుఖీభవ పథకం కింద 40,358 మంది రైతులకు రూ.20.18 కోట్లు, పీఎం కిసాన్ పథకం కింద 39,928 మంది రైతులకు రూ.7.99 కోట్లు చొప్పున మొత్తం రూ.28.16 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. అలాగే కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో లైవ్ ప్రసార ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం





ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్, జూన్ 19 :**
ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన ధ్యేయమని, నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన "ప్రజాదర్బార్ ఉ డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వ్యక్తిగత సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన వినతులు పెద్ద సంఖ్యలో అందాయి.
ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి గడువు నిర్ణయించి, ఆ వివరాలను లబ్ధిదారులకు తెలియజేయాలని సూచించారు. ఒకసారి తన దృష్టికి వచ్చిన సమస్య మళ్లీ తన వద్దకు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సామాజిక పింఛన్ల కోసం వచ్చిన వినతులపై స్పందిస్తూ అర్హులైన వారికి త్వరలోనే పింఛన్లు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అడ్డతీగల మండలం దొరమామిడి గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ప్రజలతో ఆప్యాయంగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గణజాల తాతారావు, జనసేన మండల అధ్యక్షుడు బొదిరెడ్డి త్రిమూర్తులు, టీడీపీ నాయకులు గొల్లపల్లి స్వర్ణలత, బోనం బాలురెడ్డి, ముర్రం నాని, మద్దాల మదన్ మోహన్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు



మహిళా భద్రత, బాల్య వివాహాల నిరోధం, రోడ్డు భద్రతపై ప్రజలకు సూచనలు

**గంగవరం, పెన్ పవర్, జూన్ 19 :**
సమాజంలో గంజాయి, మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని గంగవరం ఎస్సై వెంకయ్య పిలుపునిచ్చారు. గంగవరం మండలం చీడిపాలెం గ్రామంలో శుక్రవారం గంగవరం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గంజాయి, మాదకద్రవ్యాల నిరోధం, మహిళా భద్రత, శక్తి యాప్ నమోదు, బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టం, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్సై వెంకయ్య మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలు, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తి యాప్‌ను ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని వివరించారు. బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని, 18 సంవత్సరాల లోపు బాలికలు, 21 సంవత్సరాల లోపు బాలుర వివాహాలు జరిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నారులపై లైంగిక నేరాల నిరోధానికి అమల్లో ఉన్న పోక్సో చట్టం నిబంధనలను వివరించి, పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరం పోలీస్ సిబ్బంది గ్రామస్తులు యువత పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య జర్నలిస్టుల సంఘం లీగల్ అడ్వైజర్‌గా బూరగడ్డ మురళి

నియామకంపై హర్షం వ్యక్తం చేసిన సంఘం ప్రతినిధులు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 19** :తూర్పుగోదావరి జిల్లా ఆర్య వైశ్య జర్నలిస్టుల సంఘం లీగల్ అడ్వైజర్‌గా రాజమహేంద్రవరానికి చెందిన బూరగడ్డ మురళి బాధ్యతలు స్వీకరించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు, కలం కౌంటర్ పత్రిక ఎడిటర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఇప్పటికే పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ విశేష సేవలు అందిస్తున్న బూరగడ్డ మురళి ఈ బాధ్యతలు స్వీకరించడం పట్ల తూర్పుగోదావరి జిల్లా ఆర్య వైశ్య జర్నలిస్టుల సంఘం కోఆర్డినేటర్, జర్నలిస్టు రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బూరగడ్డ మురళికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంఘం అభివృద్ధికి ఆయన సేవలు మరింత ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, సంఘ బలోపేతానికి ఆయన సమర్థవంతంగా కృషి చేస్తారని పేర్కొన్నారు.



# 21న డీఎస్ఏ మైదానంలో యోగాంధ్ర



**విజయవంతానికి సమష్టిగా కృషి చేయాలి: జేసీ అపూర్వ భరత్**

**కాకినాడ, పెన్ పవర్ జూన్ 19:** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 21న కాకినాడ డీఎస్ఏ మైదానంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి యోగాంధ్ర-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో జేసీ అపూర్వ భరత్ అధ్యక్షతన యోగాంధ్ర-2026 నిర్వహణపై పంచాయతీ, మున్సిపల్ కార్పొరేషన్, విద్య, వైద్య, డీఆర్డీఏ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ, ఈనెల 21న ఆదివారం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) మైదానంలో జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం నిర్వహణకు సంబంధించి శాఖల వారీగా చేపట్టాల్సిన బాధ్యతలు, సమన్వయ చర్యలు, అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా స్థాయి కార్యక్రమం సజావుగా, విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. అలాగే అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు తప్పనిసరిగా యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేలా శాఖాధిపతులు చర్యలు తీసుకోవాలని సూచించారు. డీఎస్ఏ మైదానంలో నిర్వహించే కార్యక్రమానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. భారీ సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొని యోగాంధ్ర-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ వీవీవీఎస్ లక్ష్మణరావు, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏడీసీ కేపీ సుధాకర్, డీఆర్డీఏ ఏపీడీ జిలానీ, జిల్లా ఆయుష్ అధికారి ఆలీ, విద్య, పోలీసు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.